ప్రకాశం జిల్లా తేది:30.05.2024

**ఎన్నికలు కౌంటింగ్ నేపథ్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో అవగాహన సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు**

**కౌంటింగ్ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు, గొడవలు/అల్లర్లు, పరస్పర దాడులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీ గారు**

త్వరలో సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ నేపథ్యంలో తదుపరి పరిణామాలపై ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ పెద్దలతో జిల్లా ఎస్పీ గారు గురువారం ఒంగోలులోని పోలీస్ కల్యాణ మండపంలో అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ శాతం ఎక్కువగా ఉందని, కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికల్లో  ఫలితాలు ఎలా వచ్చిన స్వాగతించాలని, రాజకీయ పార్టీలు గెలుపోటములను సమానంగా చూడాలని, కౌంటింగ్ తర్వాత ప్రతి ఒక్కరూ శాంతియుతంగా మెలగాలని, ఘర్షణలకు పాల్పడరాదని, గొడవలు, కొట్లాటలు, పరస్పర దాడులకు పాల్పడరాదని, ఎవరైనా ఆలా పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

ఎన్నికల సందర్భంగా చాలా దూర ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చారని, అలాంటి వారు గొడవల్లో పాల్గొన్న రాదని, పాల్గొంటే వారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుందని, ఆలా చేసిన యెడల వారి యొక్క వీసా, పాస్పోర్ట్ రద్దు చేయడం జరుగుతుందని, నిరుద్యోగులు తదుపరి ఉద్యోగ అవకాశాలకు అనార్హులుగా అవుతారని తెలిపారు.

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సమయంలో  శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావించిన, ఎవరి చర్యలపైనైనా అనుమానం వచ్చిన, అసాంఘిక/చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా అలాంటి వ్యక్తులను బైండోవర్ చేసామని, వారిలో ఎవరైనా బైండవర్ నియమాలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు మరియు ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల నుండి 2 లక్షల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు.

సోషల్ మీడియా గ్రూప్స్ లో మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలు, కుల, మత, రాజకీయ పార్టీలను రెచ్చగొట్టేలా పోస్ట్ లు పెట్టడం, అవాస్తవ సమాచారమును షేర్ చేయకుండా గ్రూప్ అడ్మిన్ ముందస్తు చర్యలు తీసుకోవాలని, లేని యెడల పోస్ట్ చేసిన వారిపై అలాగే గ్రూప్ అడ్మిన్ పై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెడునడత కలిగిన మరియు షీట్స్ ఉన్న వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 247 షీట్స్ ఓపెన్ చేశామన్నారు.

కౌంటింగ్ రోజు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరు కూడా గుంపులు, గుంపులుగా ఉండకూడదని, ఎన్నికల ఫలితాల అనంతరం ఎవరైనా విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు చేయుటకు సంబంధిత

అధికారుల నుండి ముందస్తు అనుమతి  తప్పనిసరిగా తీసుకోవాలని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదన్నారు. వాహనాలలో ఎటువంటి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి మొదలైన వాటిని కలిగి ఉండకూడదన్నారు.

అభ్యర్థులకు అదనంగా సెక్యూరిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా రాజకీయ పార్టీ ఆఫీసుల వద్ద పికెట్స్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో/ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కౌంటింగ్ సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

కౌంటింగ్ సెంటర్ వద్ద వాహనాలు డైవర్షన్ చేయడం జరుగుతుందని, కౌంటింగ్ ఏజెంట్లు కేటాయించిన సమయం కంటే ముందుగానే ఆ ప్రదేశంలో చేరుకోవాలని, కేటాయించిన ప్రదేశంలో వాహనాలను నిలుపుకోవాలన్నారు.

కౌంటింగ్ నేపథ్యంలో ఒంగోలు సబ్ డివిజన్ ప్రత్యేక అధికారి అడిషనల్ ఎస్పీ రవి వర్మ(CID) నియమించారని, గొడవలు/అల్లర్లు, చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, క్రొత్త/అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే ప్రత్యేక అధికారి నెంబర్:9493545764 కు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలన్నారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవి వర్మ(CID), ఒంగోలు DSP యం కిషోర్ బాబు, CID  డిఎస్పీ యం.మోహన్ రావు, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.





